## యూసుఫ్‌ను అభినందించిన మంత్రి

**ములకలచెరువు, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**



తంబళ్లపల్లెకు చెందిన షేక్ మహమ్మద్ యూసుఫ్ నేపాల్‌లో ఈ నెల 1, 2, 3తేదీలలో ఇండియా పాకిస్తాన్‌పై జరిగిన షూటింగ్ బాల్‌లో ఇండియా తరఫున పోటీల్లో పాల్గొని గెలుపొందాడు. దీంతో సోమవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, తంబలపల్లి టిడిపి ఇన్చార్జ్ జయచంద్రా రెడ్డిలు రాయచోటి నందు ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటి సారి షూటింగ్ బాల్‌లో గోల్డ్ మెడల్ సాధించిన షేక్ మహమ్మద్ యూసుఫ్ భాషను అభినందించారు. షూటింగ్ బాల్‌లో మహమ్మద్ యూసుఫ్ ఇండియా తరఫున ఆడి మంచి ప్రతిభ కనబరచడం జరిగిందని మహమ్మద్ యూసుఫ్ భాష ఇలాంటి మరిన్ని క్రీడా పోటీలలో పాల్గొని మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలన్నారు.


# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

మంగళవారం 11 ఫిబ్రవరి 2025


## మున్సిపాలిటీలో తెదేపా జెండా ఎగురేస్తాం



4వ పేజీలో

# ఆర్యవైశ్యుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

**ఆర్యవైశ్యుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తాం... పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ మంత్రి టిజి భరత్**

**ఆర్యవైశ్యుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుంది... మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**





**రాయచోటి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

ఆర్యవైశ్యుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ మంత్రి టీజీ భరత్ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిలు పేర్కొన్నారు. సోమవారం పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ మంత్రి టిజి భరత్, మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి లు రాయచోటి పట్టణంలోని గాంధీబజార్ నందు వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దేవాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్యవైశ్యుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. గతంలో ఆర్యవైశ్యులను పట్టించుకునే వారే లేరని టిడిపి ప్రభుత్వంలో ఆర్యవైశ్యులకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందన్నారు. వీరి అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించేందుకు ప్రభుత్వంతో చర్చించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు పలు రకాలుగా ఇబ్బందులు పడి ఎంతో నష్టపోయారని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కుల, మత ప్రాంత భేదాలు లేకుండా అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి టీజీ భరత్ పిలవంగానే రాయచోటి పట్టణానికి రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రాబోయే రోజులలో ఇలాంటి మంచి కార్యక్రమాలు ఆయన చేతుల మీదుగా మరిన్ని ప్రారంభించాలని కోరుకుంటున్నానన్నారు. గాంధీ బజార్లో ఎక్కువ మంది ఆర్యవైశ్యులు ఉన్నారని మీకు ఎటువంటి సమస్యలున్న తమ దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవచ్చునన్నారు. రాబోయే రోజులలో రాయచోటి పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం జరుగుతుందని ఇందుకు ప్రతి ఒక్కరు పూర్తి సహాయ సహకారాలు అందించాలన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో జీవిస్తున్నారని ఇలాంటి ప్రభుత్వం పది కాలాలపాటు ఉండేందుకు ప్రతి ఒక్కరూ ప్రభుత్వానికి సహకరించాలన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయాన్ని మంత్రివర్యులు ప్రారంభించారు.

## ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

**మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి**



**చిన్నమండెం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :**

అధికారులు ప్రజాదర్బార్ కార్యక్రమంలో వచ్చే సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం చిన్నమండెం మండలం, బోరెడ్డి గారి పల్లెలోని తమ నివాసం నందు మంత్రి ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజలు జిల్లా నలుమూలల నుంచి ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజాదర్బార్ కార్యక్రమానికి వస్తుంటారని అధికారులు బాధితుల సమస్యల నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించి వారికి న్యాయం చేయాలన్నారు. గతంలో ప్రజల సమస్యలు పరిష్కారానికి నోచుకోక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి నియోజకవర్గంలో ఆయా ఎమ్మెల్యేలు, మంత్రులు ప్రజా దర్బార్ కార్యక్రమాలు నిర్వహించి ప్రజల సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుందన్నారు. రాయచోటి నియోజకవర్గంలో భూ సమస్యలు అధికంగా ఉన్నాయని వీటి పరిష్కారానికి రెవెన్యూ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల అజీలు స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేసారు.

# కలెక్టర్ ఆదేశాలతో ఆక్రమణల తొలగింపు



అన్నమాచార్య యూనివర్సిటీలో ఆక్రమణలు దగ్గరుండి తొలగిస్తున్న తహసిల్దార్ పీర్ మున్ని



ఆక్రముల తొలగింపు పర్యవేక్షిస్తున్న రెవెన్యూ అధికారులు

**రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:**

జాతీయ రహదారికి కూత వేటు దూరంలో ఉన్న కోట్ల రూపాయలు విలువ చేసే చెరువు తట్టు భూమిని బరితెగించి ఆక్రమించారు. అక్కడ స్మశానం ఉన్నా చుట్టూ కంచె వేసే ప్రయత్నం కూడ చేశారు. చెరువు తట్టు భూమి పట్టా ఇచ్చేందుకు సుప్రింకోర్టు ఆదేశాల ప్రకారం ఏ మాత్రం అవకాశం లేదు. అయినా వారు ఎలా ఆక్రమించి ప్రహారీ గోడ వందల మీటర్లు ఎలా కట్టారని స్థానికులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. పలు మార్లు సర్వే కోసం వచ్చి తూతూ మంత్రంగా మమా అనిపించారు. అయితే గ్రామస్థులు ఏకమై పక్కాగా సర్వే చేసి చెరువు తట్టు భూమి ఆక్రమణలు తొలగించాలని స్థానిక రెవెన్యూ అధికారులకు, జిల్లా కలెక్టర్‌కు పలు మార్లు ఫిర్యాదు చేశారు. ఎట్టకేలకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో సోమవారం అన్నమాచార్య యూనివర్సిటీకి వెళ్లే దారిలో ఆక్రమణలను తొలగించిన ఉదంతం ఇది. వివరాల్లోకి వెళితే...జాతీయ రహదారికి సమీపంలోనే తాళ్లపాక రెవెన్యూ పొలంలో చెరువు తట్టు భూమి ఉంది. ఈ చెరువు తట్టు భూమి ప్రక్కనే అన్నమాచార్య యూనివర్సిటి ప్రధాన ప్రహారి గోడ కూడ ఉంది. అయితే గుట్టుచప్పుడు కాకుండా నిర్భయంగా సుమారు ఒకటిన్నర స్థలాన్ని ఆక్రమించారు. సర్వే నెంబర్ 1080, 1082లలో సుమారు ఒకటిన్నర ఎకరా భూమి ఆక్రమణకు గురైనట్లు రెవెన్యూ అధికారులు తేల్చారు. రాజంపేట తహసీల్దార్ పీర్ మున్ని జిల్లా కలెక్టర్‌కు నివేదిక కూడ పంపారు. దీంతో కలెక్టర్ నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏపీ భూ ఆక్రమణ చట్టం సెక్షన్ 6, సెక్షన్ 7 కింద రెండు నోటీసులను అన్నమాచార్య యూనివర్సిటి యాజమాన్యానికి రెవెన్యూ అధికారులు జారీ చేశారు. రెండు నెలల ముందు మొదటి నోటీసు ఇచ్చారు. స్పందించకపోవడంతో మరళా ఆక్రమణలు తొలగిస్తామని నోటీసు ఇచ్చారు. అయినా కూడ ఆక్రమణలకు తొలగించకపోవడంతో సుమారు 200మీటర్లు పైబడి మూడు వైపుల కట్టిన ప్రహారి గోడను తహసీల్దార్ పీర్ మున్ని స్వయంగా దగ్గరుండి కూల్చేవరకు పర్యవేక్షించారు. అంతకు ముందు ఆక్రమణల హద్దులను సర్వేయర్ భవాణి నిర్ధారించారు. దీంతో మండల రెవెన్యూ ఇన్స్‌స్పెక్టర్ శేశంరాజు, గ్రామ సర్వేయర్, మండల సర్వేయర్, వీఆర్వోలు దగ్గరుండి ఆక్రమణలు తొలగించారు యూనివర్సిటిలో ఆక్రమణలు వెలుగు చూడటం సంచలనంగా మారింది.

## సత్వరం స్పందించి న్యాయం చేయాలి




ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్‌పి ఈజి అశోక్ కుమార్

**కడప ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :**

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)లో ప్రజలు ఇచ్చే ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్‌పి ఈజి అశోక్‌కుమార్ పోలీసు అధికారులను ఆదేశించారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక(పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ఫిర్యాదుదారులతో ఎస్పీ స్వయంగా మాట్లాడి, వారి సమస్యను విని, సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేసి, వారి సమస్యను పరిష్కరించాలని సూచించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్‌పి అశోక్ కుమార్‌పోలీసు అధికారులను ఆదేశించారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులకు సిబ్బంది సహాయం చేసి ప్రశాంతంగా తమ సమస్యను వివరించడానికి సహాయం చేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) ప్రకాష్ బాబు, డిటిసి డిఎస్పీ అబ్దుల్ కరీం, మహిళా పిఎస్ డి ఎస్పీ రమాకాంత్ పాల్గొన్నారు.

## గంజాయి స్వాధీనంతో పాటు ఆరుగురు నిందితుల అరెస్టు



**వాల్మీకిపురం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :**

గంజాయి స్వాధీనంతో పాటు ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసిన సంఘటన వాల్మీకిపురం పట్టణ శివారు ప్రాంతంలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఆదివారం రాత్రి ఒక మహిళతో పాటు ఐదుగురు వ్యక్తులు పట్టణ శివారు ప్రాంతంలో గంజాయిని కలిగియున్నారని సమాచారం రావడంతో పోలీసులు చాకచక్యంగా దాడులు నిర్వహించి ప్లాస్టిక్ సంచుల్లో గంజాయిని కలిగియున్న, పట్టణానికి చెందిన అంజమ్మ (54), ఖలీల్ (43), సమీర్ (34), కిరణ్ (19), సిద్ధార్థ (19) తదితరులను అదుపులోకి తీసుకుని వారి వద్ద ఉన్న 2.250 కేజీల గంజాయితో పాటు ఐదు సెల్ఫోన్స్, రూ. 20వేలు నగదును స్వాధీనం చేసుకున్నారు. సోమవారం రాయచోటి ఎసీపీవో కృష్ణ మోహన్, స్థానిక సీఐ ప్రసాద్ బాబు, ఎస్సై చంద్రశేఖర్ల ఆధ్వర్యంలో నిందితులను అరెస్ట్ చూపి కేసు నమోదు చేసి నిందితులను కోర్టుకు హాజరు పరిచి రిమాండ్ కు తరలించారు .ఈ కార్యక్రమంలో ఏఎస్సై కరిముల్లా, హెడ్ కానిస్టేబుల్ దస్తగిరి, వేణు, పోలీసులు లక్ష్మీపతి, మధు, రెడ్డి ప్రసాద్, బాబాప్రసాద్, రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వద్దు

**సబ్ కలెక్టర్ వైఖోమ్ నైదియా దేవి**



**రాజంపేట అర్బన్ ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

తమ సమస్యల పరిష్కారం కోసం వివిధ ప్రాంతాల నుంచి ఎంతో ఇబ్బందులు పడి కార్యాలయానికి వచ్చే ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అంకితభావంతో పనిచేయాలని రాజంపేట సబ్ కలెక్టర్ వైఖోమ్ నైదియా దేవి ఆదేశించారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలు డివిజన్లోని వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజలతో మాట్లాడారు. తమ సమస్యల పరిష్కారం కోసం ఫిర్యాదులను అందజేశారు. భూముల ఆన్లైన్ ,సర్వే, వెబ్లాండ్లులో అక్రమంగా మార్పులు, చేర్పులపై ఫిర్యాదులు చేశారు. వీటిని పరిశీలించి సత్వరం పరిష్కరించాలని ఆయా తాసిల్దారులను సబ్ కలెక్టర్ ఆదేశించారు. సోమవారం బాధితుల నుంచి 22 ఫిర్యాదులు సబ్ కలెక్టర్కు అందాయి.

## నేత్ర పర్వం.. శ్రీవారి కల్యాణం

**పులివెందుల రూరల్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :**



పులివెందులలోని శ్రీ పద్మావతి సమేత కళ్యాణ వెంకటరమణ స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవ వేడుకలు వైభవంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం సాయంత్రం శ్రీదేవి, భూదేవి, శ్రీ వారి ఉత్సవ మూర్తులకు ఆలయ అర్చకులు వరదాచార్యులు నేతృత్వంలో కల్యాణం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కల్యాణాన్ని తిలకించారు.

## నులిపురుగుల వల్ల అనారోగ్య సమస్యలు

**కమలాపురం ఫిబ్రవరి 10 ప్రభాత వార్త**

కమలాపురం నగర పంచాయతీ పరిధి నందు “డీవార్మింగ్ డే“ సందర్భంగా నరక పంచాయతీలోని గురుకుల పాఠశాల నందు ఏర్పాటుచేసిన సమావేశానికి మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు సమావేశంలో కమీషనర్ మాట్లాడుతూ ప్రజలందరూ పరిసరాల పరిశుభ్రతను మరియు ముఖ్యంగా వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వం వారు అందిస్తున్న ఆల్బండాజోల్ మాత్రలు తప్పకుండా వేసుకోవడం వలన కడుపులో ఉన్న నులిపురుగులు నివారించబడతాయని ఆయన తెలియజేశారు.వాతావరణ వాయు కాలుష్యం, వివిధ రకాల ఆహారపు అలవాట్లు మనిషి ఆరోగ్యాన్ని ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయినారు . ఇందులో చిన్నారులపైనే ఎక్కువ ప్రభావం చూపుతోందనారు . ఇలాంటి పరిస్థితులలో 19 సంవత్సరాల వయసు లోపు చిన్నారులకు నులి పురుగుల వల్ల అనారోగ్య సమస్యలు తోడవుతున్నాయి. దీంతో ఎదుగుదల ఇబ్బందిగా మారింది. ఈ నేపథ్యంలో నులి పురుగులను నివారించడానికి ప్రతి ఏటా ఫిబ్రవరి 10వ తేదీన జాతీయ నులి పురుగుల దినోత్సవం గా ప్రభు త్వం ప్రకటించిందనారు . ప్రజారోగ్యానికి ముఖ్యమైన సమస్య. 114 సంవత్సరాల వయస్సు గల 68శాతం మంది పిల్లలు పరాన్నజీవి పేగు పురుగుల ముట్టడికి గురయ్యే ప్రమాదం ఉందనారు ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ కొండారెడ్డి, ఆర్బిఎస్కె కౌన్సిలర్ మీనా, ప్రిన్సిపల్ తులసమ్మ, శానిటరీ ఇన్స్పెక్టర్ బాల నరసింహులు మరియు సచివాలయం ఏఎన్ఎం లు తదితరులు పాల్గొన్నారు.



## ఏడుగురు ఉపాధి సిబ్బంది సస్పెన్షన్

**కెవిపల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:**



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో

మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ సామాజిక బహిరంగ సభ సోమవారం నిర్వహించారు. ఉపాధి హామీ పథకంలో అవినీతికి పాల్పడిన నిధులు దుర్వినియోగం కారణమైన ఏడుగురు ఉపాధి సిబ్బందిని సస్పెండ్ చేసినట్లు ఉపాధి పీడీ వెంకటరత్నం తెలిపారు సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ కూలీలకు అందాల్సిన నిధులు పక్కదారి పడితే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిధులు దుర్వినియోగానికి కారణమైన జేఈ వెంకటరమణ, సాంకేతిక సహాయకులు సుధాకర్, శివ ,దీప, గ్యారంపల్లె, గాలి వారి పల్లి, ఎంవి పల్లి క్షేత్ర సహాయకులను సస్పెండ్ చేసినట్లు ఆయన వివరించారు .అలాగే పలు గ్రామాలలో ఉపాధి సిబ్బంది అవినీతికి పాల్పడ్డారన్నారు. కార్యక్రమంలో ఉపాధి ఏపీ ఓ శ్రీనివాసులు, ఎంపీడీవో సుధాకర్, ఏపీఓ నాగరాజు ఫీల్డ్ అసిస్టెంట్లు ప్రజలు పాల్గొన్నారు.

## నీటిని వృథా చేయవద్దు - ప్రజలకు అవగాహన ర్యాలీ



సిద్దవటం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:
మండలంలోని ఎస్.రాజంపేట గ్రామంలో సోమవారం ఉపాధి హామీ పీడీ ఆదిశేషారెడ్డి ఆదేశాలతో జిల్లా నీటి యాజమాన్యం సంస్థ ప్రజలకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో వాటర్ షెడ్ల వల్ల కొండ ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు నీరు నిలిచి భూగర్భ జలాశయాలు మెరుగుపడతాయని చెట్ల పెంపకం వల్ల కాలుష్య నివారణ స్వచ్ఛమైన గాలి వాతావరణంలో మార్పుల వల్ల వర్షాలు కురుస్తాయని భూగర్భ జలాలతో రైతులు వ్యవసాయం లాభసాటిగా ఉంటాయని అడవులు నరికివేత మొదలగు కారణాలతో పర్యావరణ, సమతుల్యం లోపించి వాతావరణ మార్పుల వలన సకాలంలో వర్షాలు పడడం లేదని వర్షాధార ప్రాంతాల్లో భూగర్భ జలాలు అడుగంటి వ్యవసాయం ఒక సమస్యగా మారిందని అంతేకాకుండా పంట భూములు నేల కోతకు గురై సారవంతమైన భూములు బీడు భూములుగా మారి అనేక వ్యవసాయ కుటుంబాలు పేదరికం అనుభవిస్తున్నాయని గ్రామాన్ని ఆనుకొని ఉన్న పెన్నానదిలో ఇసుక అధిక లోతు తీయడం వల్ల భూగర్భ జలాలు అంతరించిపోయే ప్రమాదం ఉందని దానివల్ల రైతు పంటలకు నీరు అందక భూగర్భ జలాలు అట్టడుగు ప్రాంతానికి వెళ్తాయని ప్రజలకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఇంజినీర్ జనార్ధన్‌రెడ్డి, టెక్నికల్ ఆఫీసర్ రామచంద్ర, ఏఎస్ఐ బాబయ్య, హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్‌రెడ్డి, స్థానిక పోలీసు లక్ష్మయ్య, వాటర్ షెడ్ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వైభవంగా కాశిరెడ్డి తిరునాళ్ల

పెండ్లిమర్రి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:
పెండ్లిమర్రి మండలంలోని వెల్లటూరు సమీపంలో వెలసిన శ్రీ కాశినాయన స్వామి తిరునాళ్ల వైభవంగా జరిగింది. ఇతర ప్రాంతాల నుంచి భారీగా తరలి వచ్చి స్వామి వారి మొక్కుబడులు తీర్చుకున్నారు. అలాగే బండలాగుడు పోటీలు గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. అలాగే కోలాటం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ వారఉ ఎలాంటి సంఘటన జరగకుండా ఏర్పాటు చేశారు.

## ఆటో పార్కింగ్‌ను చూపించండి



రైల్వేకోడూరు ఫిబ్రవరి 10 ప్రభాత వార్త
పట్టణంలోని స్థానిక గ్రామపంచాయతీ సచివాలయం వద్ద సోమవారం ఏఐటియుసి, బి కే ఎం యు ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనదారులకు పార్కింగ్ ను ఏర్పాటు చేయాలని సామూహిక నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా అధ్యక్షులు పందుగోలమణి ముఖ్య అతిథిగా హాజరై కోడూరు పట్టణానికి హైవే రోడ్డు లేనందువల్ల పెద్ద పెద్ద వాహనాలు టౌన్ మార్గమున పోవడంతో ద్విచక్ర వాహనదారులకు ప్రజలకు వికలాంగులకు వృద్ధులకు కాలేజీ విద్యార్థులకు ఇబ్బందిగా ఉందని ఆయన ఆవేదన చెందారు. తక్షణమే ద్విచక్ర వాహనాలకు కోడూరు పట్టణంలో పార్కింగ్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో హైవే రోడ్డు లేకపోవడంతో చాలా ప్రమాదాలతో చనిపోయిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా రైల్వే కోడూరుకు బైపాస్ రోడ్డు లేకపోవడంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ చూపి ఆటోవారికి, ద్విచక్ర వాహనదారులకు పార్కింగ్ ను ఏర్పాటు చేయాలని జ్యోతి చిన్నయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబ, రాధాకృష్ణ రాజశేఖర్ ఎఐవైఎఫ్ నరసయ్య మల్లికా వెంకటరమణ, కే వెంకటరమణ కటారి గోపాల్ చందు బాల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## మహా సంప్రోక్షణం కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే

రైల్వేకోడూరు ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



మండలంలోని ఉర్లగడ్డ పోడు కాపల్లి గ్రామస్తుల ఆహ్వానం మేరకు శ్రీశ్రీశ్రీ సీతారామ లక్ష్మణ హనుమత్ సమేత కోదండరామస్వామి దేవాలయం నందు ద్వితీయ పుష్కర అష్ట బంధన కుంభాభిషేకం కార్యక్రమంలో రైల్వేకోడూరు మాజీ ఎమ్మెల్యే, ఉప మండల అధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డి లు పాల్గొన్నారు. అనంతరం వారు స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి స్వామివారి ప్రసాదాలను అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు చల్లంగా ఉండాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ ప్రెసిడెంట్ శివారెడ్డి, సర్పంచ్ ఆర్‌వి రమణ, ఓబుల్‌రెడ్డి గౌతమ్‌రెడ్డి మురళి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ


వేంపల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :



వేములలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ప్రిన్సిపాల్ రామసుబ్బయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏఎన్ఎంలు అశ్వని, సుగుణమ్మ, ఆశా కార్యకర్త శివ పార్వతిలు విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగ నిరోధక శక్తిని పెంచుటలో ఆల్బెండజోల్ మాత్రలు కీలకం అన్నారు. పరిసరాల అపరిశుభ్రత, బహిరంగ ప్రదేశాలలో మల మూత్ర విసర్జన, బయటి ప్రదేశాలలో ఆహారాన్ని తీసుకున్నప్పుడు నులిపురుగులు చేరుతాయన్నారు. దీంతో మానసిక, శారీరక పెరుగుదల మీద ప్రభావం చూపి రక్త హీనత, పోషకాల లోపం కలుగుతాయన్నారు. కావున ప్రతి ఒక్కరు ఈ మాత్రలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బాలయ్య, శ్రీను, భాస్కర, అంజాద్ అలీ, కిరణ్మయి, జగన్, వీర పుల్లయ్య, బాబి, బోధనేతర సిబ్బంది నాగమ్మ, విజయ్, చిన్ని, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణతో సంపూర్ణ ఆరోగ్యం

చిట్వేలి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:



నులిపురుగులను నివారించడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని ఐసిడిఎస్ సిడిపిఓ నిర్మలా జ్యోతి, సీనియర్ ఉపాధ్యాయులు కామాటం వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా నేతివారిపల్లి ఎస్టీ కాలనీ అంగన్వాడి సెంటర్ నందు, పాత చిట్వేలి ప్రాథమిక పాఠశాల నందు పాఠశాల పిల్లలకు అల్బెండాజోల్ మాత్రలను మింగించారు. వారివురూ మాట్లాడుతూ నులి పురుగుల వలన రక్తహీనత, కడుపునొప్పి,నీరసం,ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం లాంటి లక్షణాలు తరచుగా పిల్లల్లో కనిపిస్తాయన్నారు. బహిరంగ మల విసర్జన, శుభ్రత లేకపోవడం వల్ల చిన్నపిల్లల్లో ఈ ఇబ్బంది కలుగుతుందన్నారు. తరచుగా చేతులను శుభ్రపరుచుకోవడం, జాగ్రత్తలు తీసుకోవడం ప్రత్యేకించి అనారోగ్య పై లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యుల సూచనలతో నులిపురుగుల నివారణకు వైద్యం తీసుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ వసుంధరమ్మ, ఉపాధ్యాయుడు శివనారాయణరెడ్డి, ఆశా కార్యకర్త కన్యాకుమారి, పాఠశాల సిబ్బంది, పిల్లలు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులపై కడప ఆర్డీవో రివ్యూ

సిద్దవటం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:



సిద్దవటం తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం రెవెన్యూ సదస్సులపై కడప ఆర్డీవో జాన్ ఇర్విన్ రివ్యూ చేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ సదస్సుల అర్జీలు పరిష్కరించకుండా అలసత్వం చేసిన ఒక వీఆర్వో పనితీరు సరిగా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీల తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. సమస్యల కోసం పేద ప్రజలను రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిప్పుకోకుండా పరిష్కరించాలని సూచించారు. అనంతరం సిద్దవటం హౌసింగ్ కాలనీలో పర్యటించి లే అవుట్‌లో హౌస్‌సైట్ రీ వెరిఫికేషన్ చేసి నిజమైన లబ్ధిదారులను గుర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయ ఏవో శంకర్‌రావు, ఇన్‌ఛార్జి తహసీల్దార్ మాధవీలత, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, వీఆర్వోలు, మండల సర్వేయర్లు పాల్గొన్నారు.

## సద్గురు కాశిరెడ్డి నాయన ఆరాధన మహోత్సవాలు

సిద్దవటం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:
మండలంలోని కడప చెన్నై జాతీయ రహదారి శివునిపల్లి సమీపాన సద్గురు కాశిరెడ్డి నాయన స్వామి 23 ఆరాధన మహోత్సవాలకు ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆరాధన ఉత్సవాల సందర్భంగా బుధవారం 12వ తేదీ అశ్వర్థ నారాయణ స్వామి కల్యాణం ప్రత్యేక పూజా కార్యక్రమాలు వచ్చిన భక్తులకు అన్నదాన ప్రసాదాలు అలాగే గురువారం మధ్యాహ్నం 2 గంటల నుంచి బండ లాగుడు పోటీలు నిర్వహిస్తామని పోటీలో గెలుపొందిన వృషభ రాజములకు మొదటి బహుమతి రూ.50వేలు ఉమ్మడి కడప జిల్లా జనసేన పార్టీ నాయకులు అతికారి కృష్ణ పంచాయతీరాజ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ సెక్రటరీ కుప్పాల వెంకట సుబ్బయ్య 2వ బహుమతి రూ.30వేలు, నారపురెడ్డి వెంకట రామసుబ్బారెడ్డి, విజయకుమార్‌రెడ్డి 3వ బహుమతి రూ.20వేలు అను పుల్లయ్య, సుబ్బయ్య దాతల సహాయంతో గెలుపొందిన వారికి బహుమతులు అందిస్తామని ప్రతి ఒక్కరూ ఉత్సవాల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలన్నారు.

## జాతీయ నులిపురుగుల దినోత్సవం



విద్యార్థినికి నులిపురుగుల మాత్రలను మింగిస్తున్న వైద్యాధికారి

పుల్లంపేట ;ఫిబ్రవరి 10 (ప్రభాతవార్త)
మండలంలో జాతీయ నులిపురుగుల నిర్మూలనా కార్యక్రమాన్ని స్థానిక వైద్యాధికారి మనోజ్ చంద్ర ఆధ్వర్యంలోసోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మనోజ్ చంద్ర మాట్లాడుతూ పుల్లంపేట మండలంలో 97 మాత్రలను మధ్యాహ్నం భోజనాల తర్వాత మింగించడం జరిగిందన్నారు. పిల్లల ఆరోగ్యవంతమైన జీవనం కోసం నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 10వ తేదీన ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన వివరించారు నులిపురుగుల నిర్మూలన కోసం ఈ మాత్రలు తీసుకోవడం ద్వారా కడుపులో నులిపురుగులు తగ్గిపోతాయని వీటిని నిర్మూలించడం వల్ల రక్తహీనతను నియంత్రణలోకి వస్తుందని పోషకాహార అవసరాన్ని మెరుగుపరుస్తుందని వ్యాధి నిరోధకత మెరుగవుతుందని చదువుపై ఏకాగ్రత నేర్చుకోగల సామర్థం పెరుగుతుందని పని సామర్థం కూడా పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సి.హెచ్.ఓ తో పాటు ఎస్‌బివిడి సభ ప్రిన్సిపాల్ బాలాజీ, ప్రధానోపాధ్యాయుడు వరదారెడ్డి, సూపర్వైజర్లు మహేష్, సుబ్బారెడ్డి, శరత్చంద్ర రాజు, లక్ష్మీదేవి, ఆశా కార్యకర్తలు ఇతర పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగిందని ఆయన వివరించారు.

## శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల విజయకేతనం

రాయచోటి ఫిబ్రవరి 10 ప్రభాతవార్త
అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల, ఇంజనీరింగ్ మూడవ సంవత్సరం మొదటి సెమిస్టర్ విద్యార్థినీ విద్యార్థులు, యూనివర్సిటీ విడుదల చేసిన ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనపరిచి అత్యుత్తమ ఫలితాలు సాధించారని శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో షేక్ హుమేరా 84.5 తో మొదటి ర్యాంకు , షేక్ మూలింటి సబీహా 83.1 తో రెండవ ర్యాంకు పటాన్ బరేరా ఇన్సాఫ్ 82.1 తో మూడవ ర్యాంకు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగము నుంచి సయ్యద్ సనా సాజియా 93.11 తో మొదటి ర్యాంకు, కతీబ్ జుబేరియా తస్లీమ్ 90.00 తో రెండవ ర్యాంకు , పటాన్ ముస్కాన్ 89.46 తో మూడవ ర్యాంకు సాధించి యూనివర్సిటీ స్థాయిలో అగ్రగామిగా నిలిచారని తెలియజేశారు .ప్రతిభ కనపరిచిన విద్యార్థినీ విద్యార్థులను మరియు ఫలితాల సాధనలో భాగమైన అధ్యాపకులను అభినందిస్తూ, ,ప్రతి ఒక్కరికి ఉద్యోగ ఉపాధి భరోసా కల్పించడానికి మౌలిక వసతులు కల్పిస్తున్నామని వివరించారు. వీరిని ఆదర్శంగా తీసుకుని మిగిలిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని దిశానిర్దేశం చేశారు. ఇంజనీరింగ్ కళాశాల యందు అమలుపరుస్తున్నఅకాడమిక్ మరియు ఫలితాలను ప్రామాణికంగా చేసుకొని నాక్ బి ప్లస్ గ్రేడ్ గుర్తింపు రావడం గర్వకారణం అని వివరిస్తూ యు జి సి అటానమస్ ప్రక్రియను వేగవంతం చేశామని తద్వారా ఆధునిక శాస్త్ర సాంకేతిక అంశాలు విద్యార్థిని విద్యార్థులకు అందుబాటులోకి వస్తాయని అభిప్రాయపడ్డారు.ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని అంకితభావంతో కృషి చేయాలని, క్రమశిక్షణతో ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని సూచించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. బాలాజీ ,కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి శుభహాన్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగాధిపతి కరుణాకర్ మరియు అధ్యాపకులు అభినందించారు.

## నులిపురుగు మాత్రలు తప్పనిసరిగా తినాలి

లక్కిరెడ్డిపల్లె; పిబ్రవరి10, ప్రభాత వార్త



నులిపురుగు మాత్రలు వేస్తున్న డాక్టర్

5 నుంచి 19 సంవత్సరాల వయస్సు బాల బాలికలు నులిపురుగు మాత్రలు తప్పనిసరాగా తినాలని కోనంపేట ప్రాథమిక వైద్యాధికారి సిద్ధయ్య పేర్కొన్నారు. మండలంలో సోమవారం ఏపి మోడల్ స్కూల్లో 470 మంది విద్యార్థులకు నులి పురుగు మందులు వేశారు.అలాగే మండల వ్యాప్తంగా 5 వేల మంది విద్యార్థులకు నులి పురుగు మాత్రలు వేశామని ఆయన తెలిపారు. ఈ వారంలోజుల పాటు ప్రతి ఒక్కరికి నులి పురుగు మందులు వేస్తామన్నారు. ఈ మాత్రలు వాడడం వలన ఎలాంటి రోగాలు ప్రభలవని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శివశంకర్రెడ్డి, ఏఎన్ఎంలు ఎమావ హేశ్వరి, హెల్త్‌లెంట్ కుమారి పాల్గొన్నారు.

## విధ్యార్ధులకు నులి పురుగుల మాత్రలు పంపిణి

దువ్వూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:



మండల పరిధిలోని 23గ్రామ పంచాయతీల్లో 1 నుండి 19సంవత్సరాల లోపు విద్యార్ధులకు సోమవారం జాతీయ నులి పురుగుల నిర్మూళన కార్యక్రమంలో భాగంగా నులి పురుగు మాత్రలు పంపిణీ చేసినట్లు డాక్టర్‌లు వికసిత, రోహిణిలు తెలిపారు. ఈ మాత్రల వలన కడుపుకు సంబంధించిన వ్యాధులు రాకుండా ఉంటాయని మంచి పౌష్టికాహారం తీసుకుంటే ఎటువంటి సమస్యలు రావన్నారు. ప్రతి ఏడాది నులి పురుగులు నివారించేందుకు గాను వీటిని పంపిణీ చేస్తున్నామన్నారు. మండలంలో 9733మంది ఉండగా 9535మంది పిల్లలకు పంపిణీ చేసి 98శాతం సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రాజగోపాల్, సువర్ణ, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణ దినోత్సవం



తొండూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :
తొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 19 అంగన్వాడీ కేంద్రాలు, 20 పాఠశాలల యందు 2400 మంది పిల్లలకు జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా అల్బెండజోల్ మాత్రలు పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆరిఫుల్లా జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు సుధాకర్ నిర్వహించిన అల్బెండజోల్ మాత్రల పంపిణి కార్య క్రమంలో మాట్లాడుతూ ప్రభుత్వం ఏడాదికి రెండు పర్యాయాలు ఈ మాత్రలు పంపిణి చేస్తోందని దీనివలన విద్యార్థుల్లో నులిపురుగుల, ఏలిక పాములు, కొంకిపురుగులు , బద్దేపురుగులు, విప్ వార్మ్ ఒకే సారి నిర్మూలించబడతాయి చేతుల శుభ్రత లేకపోవడం, బహిరంగ మలవిసర్జన, పాద రక్షలు లేకుండా తిరగడం, ఆకుకూరలు కాయగూరలు, పండ్లు శుభ్రం చేయకుండా తినడం, ఈగలు వాలే ఆహార పదార్థాలు తినడం, రక్షిత మంచినీటిని వాడక పోవడం వలన మన శరీరం లోకి ప్రవేశిస్తాయని తద్వారా రక్తహీనత, ఎదుగుల లోపం, వయసుకు తగిన ఎదుగుదల లేకపోవడం, చర్మవ్యాదులు, మానసిక సమస్యలు, చదువు లో వెనుకబాటు, విరేచనాలు మొదలగు అనారోగ్య సమస్యలు సంభవిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ మల్లయ్య, ప్రధాన ఉపాధ్యాయుడు సుధాకర్ , ఉపాధ్యాయులు, సి.హెచ్ . ఓ. సోమేశ్వరి, ఏ.యన్. ఏం వరలక్ష్మి మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకులు పంపిణీ చేయండి

ఖాజీపేట, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:



ప్రభుత్వ చౌక దుకాణాల్లో నాణ్యమైన, ఖచ్చితమైన కొలతతో నిత్యావసర సరుకులను పంపిణీ చేయవలసిందిగా వైకాపా మండల అధ్యక్షులు దుగ్గిరెడ్డి మురళీమోహన్ రెడ్డి, నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు జి.నాగిరెడ్డి మరియు వైకాపా నాయకులు పీ వీ రాఘవ రెడ్డిలు ఖాజీపేట మండల తహసీల్దార్‌ను కోరారు. సోమవారం నాడు వారు ఖాజీపేటలో తహసీల్దార్‌ను కలిసి ఖాజీపేట మండలంలోని చౌక దుకాణాల డీలర్ల అన్యాయ అక్రమాలపై ఫిర్యాదు చేశారు. మండలంలోని కొంతమంది చౌక దుకాణం డీలర్లు లబ్దిదారులకు నిత్యావసర సరుకులైన బియ్యం ఇచ్చేటప్పుడు రెండు కేజీల వరకు తక్కువ ఇస్తున్నారని తెలిపారు. జరుగుతున్న అన్యాయ అక్రమాలపైన విచారణ చేసి లబ్దిదారులకు న్యాయం చేయవలసిందిగా తహసీల్దార్‌ను కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన తహసీల్దార్ అలాంటి అక్రమాలు ఏదైనా జరిగి ఉన్నచో అలాంటి డీలర్లపైన తగు చర్యలను తీసుకొని లబ్దిదారులకు న్యాయం చేస్తామని తెలిపారు.

## నులిపురుగుల నివారణతో సంపూర్ణ ఆరోగ్యం



బద్వేల్ అర్బన్, ఫిబ్రవరి 10, ప్రభాత వార్త
నులిపురుగుల నివారణతోనే ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండగలరని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి పేర్కొన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని పూసలవాడ హైస్కూల్లో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆయన ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నులిపురుగులు పేగుల నుంచి వచ్చే పోషకాలు గ్రహించి అభివృద్ధి చెందే పరాన జీవులు వీటి ద్వారా శరీరంలో రక్తహీనత పోషకాహార లోపం, ఆకలి లేకపోవడం బలహీనత, కడుపునొప్పి వికారం, విరోచనాలు బరువు తగ్గడం వంటి ఇబ్బందులు తలుతుతాయన్నారు. నులిపురుగుల నిర్మూలనతో రక్తహీనత నియంత్రణ పోషకాల గ్రాహ్యత మెరుగుపడుతుందన్నారు.

## ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ



ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:
ఎస్ఎస్వి ప్రభుత్వ హైస్కూల్, అమృత గార్డెన్స్ ప్రొద్దుటూరు నందు జాతీయ నులిపురుగుల దినం సందర్భంగా నులిపురుగుల నిర్మూలన గురించి అవగాహన కల్పించారు.ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా శివప్రసాద్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ మల్లికార్జున చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు సంయుక్తంగా మాట్లాడుతూ నులిపురుగుల నిర్మూలన కోసం ప్రతి అంగన్వాడీ కేంద్రం, ప్రభుత్వ మరియు ప్రైవేట్ స్కూల్స్,కాలేజీ ల నందు వున్న 1 నుండి 19 సంవత్సరంల వరకు పిల్లలందరికి ఆల్బండజోల్ మాత్రలు వేస్తారని, ఈ మాత్రలు వేసుకోవటం వలన నులిపురుగుల రాకుండా చేస్తాయని, నులిపురుగులు సోకిన పిల్లలు, కిషోర బాలలు వివిధ ప్రమాదకరమైన ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటారని అవేంటంటే రక్త హీనత, పోషకాల లోపం, ఆకలి మందుగించడం, నీరసం, కడుపు నొప్పి, వికారం, వాంతులు, విరెచనాలు, బరువు తగ్గడం వంటి లక్షణాలు వుంటాయని, నులిపురుగుల సంక్రమణ తగ్గించడానికి గోళ్ళను శుభ్రంగా వుంచుకోవాలని, ఎప్పుడు శుభ్రమైన నీటిని త్రాగాలని, కప్పి ఉంచిన ఆహారాన్ని తినాలని, పరిసరాలను పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలని, బయట తిరిగేటప్పుడు చెప్పులు ధరించాలని, బహిరంగ ప్రదేశాలలో మలవిసర్జన చేయకుండా మరుగుదొడ్డి వాడాలని, అలాగే ముఖ్యంగా ఏదైనా తినకముందు మరియు తిన్న తర్వాత చేతులను సబ్బుతో శుభ్రంగా చేసుకోవడం వలన నులిపురుగులు రాకుండా చేసుకోవచ్చునని కావున తల్లిదండ్రులందరు మీ పిల్లలందరికి ఆల్బండజోల్ మాత్రలు వేయించి ఆరోగ్యంగా వుండేలా చెయ్యాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా భరత్ నారాయణ, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయులు శివప్రసాద్, ఉపాధ్యాయులు, ఏయన్ఎం మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. .

## 12న సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత

పోరుమామిళ్ల రూరల్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:
బి. కోడూరు మండలం తంతెలపల్లె గ్రామంలో వెలిసిన శ్రీ రమా సహిత శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానం నందు మాగ శుద్ధ పౌర్ణమి సందర్భంగా ఈనెల 12న బుధవారం ఉదయం 9 గంటల నుండి సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం ఉంటుందని ఆలయ అర్చకులు అమర్నాథ్ శర్మ, కొండయ్యశర్మ ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. ఉదయం 7 గంటలకు స్వామివారికి అభిషేకం 8 గంటల నుండి స్వామి వారి అలంకరణ, గణపతి పూజ, నవగ్రహ పూజలు ఉంటాయన్నారు. ఉదయం 9 గంటల నుండి సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం జరుగుతుందన్నారు. మధ్యాహ్నం మరియు రాత్రికి అన్నప్రసాద వితరణ ఉంటుందన్నారు. రాత్రి 7 గంటలకు శ్రీ సీతారామ ఆంజనేయ కోలాట బృందంచే కోలాటం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాన్ని భక్తాదులు జయప్రదం చేయాలని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలియజేశారు.

## ఇళ్ల స్థలాలు బంజరు భూములు పంపిణీ జరగాలి

మైదుకూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:





పేదలకు ఇండ్ల స్థలాలు బంజరు భూములు పంపిణీ చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ, బికెఎంయు, ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని భారత కమ్యూనిస్టు పార్టీ స్థానిక తహసిల్దార్ కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి యల్.నాగ సుబ్బారెడ్డి మాట్లాడుతూ గత ఏడు నెలలుగా భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పేదలకు ఇళ్ల స్థలాలు బంజరు భూములు దక్కాలని వివిధ రకాలుగా ఆందోళన కార్యక్రమాలు చేస్తున్నామని ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని కోనేరు రంగారావు కమిషన్ సిఫారసు చేసిన విధంగా ప్రతి పేద కుటుంబానికి ఒక హెక్టార్ భూమి పంపిణీ చేయాలని గ్రామీణ ప్రాంతాల్లో ఇంటి స్థలానికి మూడు సెంట్లు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు మంజూరు చేసి గృహ నిర్మాణం కొరకు ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ నియోజకవర్గ కార్యదర్శి పి శ్రీరాములు, ఏఐటిసి నియోజకవర్గ కార్యదర్శి ఏవి శివరామ్, బికెఎంయు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ షావలి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు బి పీరయ్య, బాలసుబ్బయ్య, బి.వి.శ్రీనివాసులు, సుబ్బరాయుడు, విజయలక్ష్మి, జయరాజ్, విజయరావు, యువజన సమైక్యజిల్లా అధ్యక్షులు ప్రభాకర్, పుల్లమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

మైదుకూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:





ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి నారాయణ రెడ్డి అధ్యక్షతన జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం ఎన్ఎస్ఎస్, ఆర్ఆర్సి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ మరియు తెలుగు అధ్యాపకురాలు,అనురాధ లక్ష్మి, విద్యార్థులకు అల్మెండజోల్ టాబ్లెట్లని పంపిణీ చేశారు. తక్కువ వ్యవధిలో పెద్ద సంఖ్యలో పిల్లలను చేరుకునే అతి పెద్ద ప్రజారోగ్య కార్యక్రమాలలో ఇది ఒకటి ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, భారతదేశంలో 1 నుండి 14 సంవత్సరాల మధ్య వయస్సు గల 241 మిలియన్ల పిల్లలు పరాన్నజీవి పేగు పురుగుల ప్రమాదంలో ఉన్నారు, దీనిని నేల ద్వారా వ్యాపించే హెల్మిన్త్స్ (ఎస్ టి హెచ్) అని కూడా పిలుస్తారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పివి కృష్ణారెడ్డి,ఆర్ఆర్సి కోఆర్డినేటర్ అయ్యవారి రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ సుభాన్ సాహెబ్, తదితర అధ్యాపకులు, అధ్యాపకేతురులు, విద్యార్థిని, విద్యార్థులు, పాల్గొన్నారు.

## శనగ పంట కోత ప్రయోగంలో...



పెండ్లిమర్రి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:
పెండ్లిమర్రి మండలంలోని తిప్పిరెడ్డిపల్లె గ్రామంలో శనగ పంట కోతలో మండల వ్యవసాయాధికారి జి.పి.ఓబులేసు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5/5 ఎంలో 1.350 కేజీ రావడం జరిగిందని ఆయన తెలిపారు. ఇంత వరకు మండలంలో 7460 ఎకరాల్లో శనగ, మినుము, వేరు శనగ, పెసర, వరి పంటలను సాగు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విస్తరణాధికారి గంగాధర్‌రెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకురాలు నాగలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

## పేద వృద్దురాలుకు బియ్యం పంపిణీ

కలికిరి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:



మండల తహసీల్దార్ మహేశ్వరీభాయ్ ఓ వృద్దురాలి బాధను చూసి చలించిపోయారు. తన వంతుగా బియ్యం ప్యాకెట్‌ను అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. మండలంలోని గుట్టపాలెం పంచాయతీ వాడవాండ్లపల్లి దళితవాడకు చెందిన వృద్దురాలు పాపులమ్మ తనకు ఎవరూ దిక్కు లేరని ప్రస్తుతం తినేందుకు తిండి కూడా లేదని 35 కేజీల బియ్యం కార్డు మంజూరు చేయించాలని తహసీల్దారుకు విన్నవించారు. ప్రస్తుతం కొత్త బియ్యం కార్డు మంజూరుకు అవకాశం లేకపోవడంతో తహసీల్దార్ తమ సొంత నిధులతో 50 కేజీల బియ్యం ప్యాకెట్ తన సిబ్బందితో తెప్పించి వృద్దురాలుకు అందజేశారు. కొత్త కార్డు మంజూరు చేసేందుకు ప్రభుత్వం ఆదేశాలు ఇస్తే కార్డు మంజూరు చేయిస్తానని వృద్దురాలికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుట్టపాలెం వీఆర్వోలు దశరథ, ఆదిలక్ష్మీ, సురేష్‌కుమార్‌రెడ్డి, నరేష్‌కుమార్, నరేంద్రకుమార్‌రెడ్డి, తహసీల్దార్ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ గిరి, కలికిరి వీఆర్వో రెడ్డిరాణి పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికే ప్రజావేదిక

గాలివీడు, ఫిబ్రవరి 10(ప్రభాతవార్త):



ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజావేదికను నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ భాగ్యలత పేర్కొన్నారు. సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో వీఆర్ఓలు, సిబ్బందితో కలిసి ఆమె గ్రీవెన్స్ సెల్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతులు, ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. మండల పరిధిలో ఎక్కువగా భూసమస్యలపై ఫిర్యాదులు వస్తున్నట్లు ఆమె అభిప్రాయపడ్డారు. మండల కేంద్రంలోని పాపిరెడ్డిగారిపల్లెకు చెందిన అక్కయ్య తన భూమి 24 సెంట్లు ఆక్రమణకు గురైనట్లు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ భాగ్యలతో మాట్లాడుతూ మండల పరిధిలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఓలు, సర్వేయర్లు, వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

## గోతిలో పడిఉన్న గుర్తు తెలియని వాహనం

గాలివీడు, ఫిబ్రవరి 10(ప్రభాతవార్త):
మండలంలోని గోరాన్‌చెరువు పరిధి గుట్ట క్రాస్ ఆంజనేయస్వామి ఆలయం వద్ద కారు గోతిలో పడి ఉంది. కారు కొత్తగా ఉన్నప్పటికీ తలకిందులుగా పడి వాహనం ముందువైపు అద్దాలు ధ్వంసమయ్యాయి. అయితే ఆ వాహనం ప్రమాదవశాత్తూ పడిపోయిందా లేక ఉద్దేశ్యపూర్వకంగా గోతిలో పడేశారా అనే విషయం తెలియాల్సి ఉంది. ఇదే విషయమై స్థానికులను ఆరా తీయగా గత 15 రోజులుగా ఆకారు అలాగే పడి ఉందని వారు స్పష్టం చేశారు. అనుమానాస్పదంగా ఉన్న కారు ప్రధాన రహదారి పక్కనే ఉండటంతో అటువైపుగా వెళ్లే వారు పలు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.

## సమస్యలను పరిష్కరించండి

దువ్వూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:



ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తహసీల్దార్ అక్బర్ బాష అన్నారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా వివిధ వర్గాల ప్రజల నుండి వినతి పత్రాలు స్వీకరించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చే సమస్యలను ఎప్పటికప్పుడు విచారణ జరిపి నివేదికలు ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామకృష్ణ, ఏఈ సుబ్రమణ్యం, శివకుమార్, ఏపీఓ వసంతకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఖేలో ఇండియా పోటీల్లో విజేతగా శ్రీవేద పాఠశాల



**మదనపల్లె, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :** ఖేలో ఇండియా ఆస్మిత్ అండర్-17 ఫుట్‌బాల్ గర్ల్స్ పోటీల్లో శ్రీవేద పాఠశాల విజేతగా నిలిచినట్లు జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు దిలీప్‌కుమార్, కార్యదర్శి మురళీధర్‌లు తెలిపారు. సోమవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ గత పదిరోజులుగా జరుగుతున్న ఖేలో ఇండియా ఫుట్‌బాల్ పోటీల్లో శ్రీవేద పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనపరచి విజేతగా నిలిచారన్నారు. విద్యార్థులు గెలుపొందడంపై శ్రీవేద పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మీనారాయణరెడ్డి, ప్రిన్సిపాల్ ఉపేంద్రరెడ్డి, ఏఓ కిశోర్ ఫుట్‌బాల్ టీమ్‌ను అభినందించారు. విజేతగా నిలిచినందుకు రూ.50వేలు చెక్కును ప్రిన్సిపాల్ టీమ్‌కు అందజేశారు. అనంతరం ఫిజికల్ డైరెక్టర్ బి.మహేంద్రను ప్రత్యేకంగా అభినందించారు.

## ఇళ్ళులేని పేదలకు ఇంటిస్థలాలు ఇవ్వాలి

### సిపిఐ, బికెఎంయు నాయకులు డిమాండ్




**మదనపల్లె, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :** ఇండ్లులేని నిరుపేదలకు ఇంటిస్థలాలు ఇవ్వాలని, రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలందరికి వ్యవసాయ భూమిని పంపిణీ చేయాలని సిపిఐ, బికెఎంయు నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం మదనపల్లె, తంబళ్ళపల్లె నియోజకవర్గాలకు చెందిన సిపిఐ, బికెఎంయు నాయకుల ఆధ్వర్యంలో సబ్ కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈసందర్బంగా జిల్లా కార్యదర్శి క్రిష్ణప్ప, నియోజకవర్గ కార్యదర్శులు మనోహర్, మురళీలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో ఇండ్లులేని పేదలందరికి గ్రామీణ ప్రాంతాల్లో 3సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2సెంట్లు చొప్పున స్థలాలు ఇచ్చి ఇంటినిర్మాణ ఖర్చు రూ.4లక్షలు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అధికారంలోకి వచ్చి 9నెలలు కావస్తున్నా ఇప్పటి వరకు ఒక్క ఇంటిస్థలం ఇవ్వలేదన్నారు. టిడిపిలో సభ్యత్వం తీసుకొన్న వారికి మాత్రమే ఇంటిస్థలాలు ఇస్తామని ప్రచారం జరుగుతుండడం భావ్యం కాదన్నారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలకు ఇండ్లతో పాటు భూ పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సబ్‌కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో నాయకులు అంజనప్ప, తంబయ్యశెట్టి, నారాయణస్వామి, మల్లికార్జున, శంకర్, మాధవ్, రెడ్డి, హరి, శంకరమ్మ, లక్ష్మీదేవి, నిజామ్ పాల్గొన్నారు.

## ప్రజాసమస్యలపై శ్రద్ధ చూపండి

### తహశీల్దార్ ధనంజనేయులు



**మదనపల్లె, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :** ప్రజాసమస్యలపై విఆర్‌ఓలు శ్రద్ధ చూపాలని తహశీల్దార్ ధనంజనేయులు తెలిపారు. సోమవారం పిజిఆర్‌ఎస్ కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయంలో ప్రజల నుంచి సమస్యలపై వచ్చిన అర్జీలను తహశీల్దార్ స్వీకరించారు. ఈ సందర్బంగా తహశీల్దార్ మాట్లాడుతూ విఆర్‌ఓలు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలు విన్నవించినసమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. ముఖ్యంగా భూసమస్యలకు సంబంధించి శ్రద్ధ చూపాలన్నారు. పిజిఆర్‌ఎస్‌లో వచ్చే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులదే అన్నారు. ఆర్‌ఐ, విర్‌ఓలు పాల్గొన్నారు.

## దాడిచేసిన వ్యక్తిపైకేసు నమోదు

**రామసముద్రం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :** ఇరువురు ఘర్షణపడి వ్యక్తిపై దాడిచేసి గాయపరిచిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ రవికుమార్ తెలిపారు. మినికి గ్రామానికి చెందిన పవన్, వనమరెడ్డిపల్లెకు చెందిన భూపతిరెడ్డిలు ఇద్దరు శంకర్‌రెడ్డి ట్రాక్టర్‌కు ఎరువు వేసేందుకు వెళ్లి ఘర్షణ పడ్డారు. ఈ ఘర్షణలో పవన్ పారతో భూపతిరెడ్డి కాలుపై కొట్టడంతనో కాలు విరిగిందని ఫిర్యాదులో పేరొన్నాడు. ఆయన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ చెప్పారు.

## 24ఏళ్ళకు కలసిన పూర్వ విద్యార్థులు



**మదనపల్లె, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :** పట్టణంలోని హోప్‌హైస్కూల్ 2001-2002న బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి విద్యార్థులు సోమవారం పాఠశాలలో కలుసుకొన్నారు. దాదాపు 24 ఏళ్ళ క్రితం చదువుకొన్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. అప్పటి ఉపాధ్యాయులను కలుసుకొని వారి ఆశీస్సులు పొందారు. గతంలో విద్యార్థులుగా ఉన్నప్పటికి తీపి గుర్తులను జ్ఞాపకం చేసుకొన్నారు. నేటి తరంలో టెక్నాలజీలు పెరగడంతో గురువులను గౌరవించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు. ఈ ఆత్మీక సమావేశంలో పాఠశాల ప్రధానోపాదాయురాలు నీతకుమారి, విశ్రాంత హెచ్‌ఎం సుగుణమ్మ,, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థి మృతిపై సమగ్ర విచారణ జరపాలి:

**ఎడ్యుకేషన్ , ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :** చింతకొమ్మదిన్నె మండల పరిధిలోని నారాయణ స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి మదన్ మోహన్ రెడ్డి అనుమానస్పద మృతిపై సమగ్ర న్యాయ విచారణ జరపాలని అఖిల భారత విద్యార్థి బ్లాక్ (ఏ.ఐ.ఎస్.బి) జిల్లా కన్వీనర్ సగిలి రాజేంద్ర ప్రసాద్ డిమాండ్ చేశారు. విద్యార్థి అనుమానస్పద మృతిలో పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యం స్పష్టంగా కనపడుతుందాన్నారు. నారాయణ విద్యాసంస్థలు విద్యార్థులను మంచి ప్రయోజకులను చేస్తామని చెప్పి తల్లిదండ్రులకు విద్యార్థుల శవాలను బహుమతిగా ఇస్తున్నారని వారు మండిపడ్డారు. విద్యార్థిని వారి పేరెంట్స్ మందలించడంతోనే విద్యార్థి మృతి చెందాడని పాఠశాల యాజమాన్యం చెప్పడం దారుణమన్నారు. విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. మృతి చెందిన విద్యార్థి కుటుంబసభలకు రూ.25 లక్షలు నష్ట పరిహారం ఇవ్వాలని, లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో ఏ.ఐ.ఎస్.బి నాయకులు ప్రణయ్ కుమార్, సుమంత్‌లు పాల్గొన్నారు.

## వేరుశనగ పంటపై అడవి పందుల దాడి



**సుండుపల్లె, పిబ్రవరి 10, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాచిరెడ్డి గారి పల్లి గ్రామపంచాయతీ బండి వాండ్లపల్లెకు చెందిన పి. స్వర్ణలత సాగు చేసిన వేరుశనగ పంట పొలంపై గత రెండు రోజుల్లో రాత్రి సమయంలో అడవి పందులు దాడి చేసినట్లు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సంబంధిత రైతు అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వగా రేంజర్ చంద్రశేఖర్‌రెడ్డి ఆదేశాల మేరకు అటవీశాఖ బీట్ సిబ్బంది సి. వెంకటరమణ, వ్యవసాయ శాఖ సహాయకులు రెడ్డినాయక్ పంట పొలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు స్వర్ణలత మాట్లాడుతూ అప్పులు చేసి పొలంలో దుక్కులు దున్నుకొని, ఎరువులు చల్లుకొని విత్తనాలు వేసుకుంటే పంటలు చేతికి వచ్చే సమయంలో ఇలా అడవి పందులు దాడి చేయడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని వాపోయారు. సర్వేనెంబర్ 1145,1145/3 లలో దాదాపు 4 ఎకరాల వరకు అడవి పందుల దాడి కారణంగా నష్టం జరిగిందన్నారు. ఒక ఎకరా వేరుశనగ పంటకు దాదాపు 40 వేల పైగా తమకు ఖర్చు వచ్చిందని ఇలా 4 ఎకరాల పంటపై దాడి చేయడంతో తీవ్ర నష్టం జరిగిందని తమకు ప్రభుత్వం నష్టపరిహారం అందజేసి ఆదుకోవాలని ఆమె కోరారు.

## చక్కటి విద్యను పెంపొందించుకోవాలి



**సుండుపల్లె, పిబ్రవరి 10, ప్రభాతవార్త:** విద్యార్థులందరూ సమయ నిర్వహణతో చక్కటి విద్యా ప్రణాళికలను పెంపొందించుకోవాలని మండల విద్యాశాఖ అధికారి 2 రవీంద్ర నాయక్ తెలిపారు. సోమవారం జీకే రాచపల్లి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పరీక్షా పే చర్చా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువును అర్థం చేసుకుంటూ చదువుకొని పరీక్షలకు సంబంధించిన ఒత్తిడిని సానుకూల శక్తిగా మార్చుకొని లక్ష్యాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచనలు ఇచ్చారు. ప్రతి సంవత్సరం గడిచేకొద్దీ పరీక్షలు ముగింపు కాదు ప్రారంభం అని విద్యార్థులు గుర్తించుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి సమాజంలో పెద్దలను గౌరవిస్తూ స్నేహితుల పట్ల సోదర భావంతో మంచి నడవడికలను పెంపొందించుకోవాలని ఆయన తెలియజేశారు.

## ఎర్ర చెరువులో లక్ష చేప పిల్లలు



**మైదుకూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** మున్సిపాలిటీ పరిధిలోని ఎర్ర చెరువులో లక్ష చేప పిల్లలను ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ వదిలారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మత్స్యకారులు పేద బడుగు బలహీనవర్గాల జీవనభృతి కోసం మైదుకూరు ఎర్ర చెరువులో చేప పిల్లలను వదలడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దాసరిబాబు, ధనపాల జగన్, ఆకుల క్రిష్ణయ్య,బి ఎన్ శ్రీనివాసులు,ఏ.పి రవీంద్ర, కోన సుబ్బారావు,యాపరాల చిన్న, కటారి క్రిష్ణ, గోపాల్ యాదవ్, మాచనూరు సుబ్బరాయుడు,మాదం రమణ, రైతు నాయకుడు పుల్లయ్య, రిటైర్డ్ టీచర్ సుబ్బరాయుడు, ధనపాల రవి, పాశం సుధాకర్, ధనపాల యుగంధర్, మండల తెలుగుదేశం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మోడీ పరీక్షా పే చర్చా కార్యక్రమం

**పీలేరు ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:**



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహించిన పరీక్షా పే చర్చా కార్యక్రమాన్ని పీలేరు శ్రీ భువన విద్యాలయం విద్యార్థులు వీక్షించారు. ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడాది కూడా సోమవారం ఢిల్లీలోని సుందరవనంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందుకు సంబంధించిన వీడియోను ప్రధాని మోదీ తన ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. ఈ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని పీలేరు శ్రీభువన విద్యాలయం ప్రిన్సిపాల్ గుణలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లి దండ్రులు ఆసక్తిగా వీక్షించారు. ప్రిన్సిపాల్ గుణలక్ష్మి మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు పరీక్షా పే చర్చా కార్యక్రమాన్ని వీక్షించారని, ఇది వారికి ఎంతో ఉపయోగకరంగా ఉందని, పరీక్షల సమయంలో వచ్చే అనుమానాలు, ఒత్తిడిని ఎలా అధిగమించాలన్న అంశాలను ప్రధాని నరేంద్ర మోదీ ఎంతో స్పష్టంగా వివరించారన్నారు. విద్యార్థులకు పలు ముఖ్యమైన విషయాలు కూడా బోధించారు. ప్రధానంగా ఒత్తిడిని పట్టించుకోవడం కాకుండా చదువుపై దృష్టి పెట్టాలని, కంటినిండా నిద్రపోవాలని, సమతుల ఆహారం తీసుకోవాని, ఎవరూ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకూడదని ప్రధానమంత్రి సూచించారన్నారు. తమ శ్రీ భువన విద్యాలయం విద్యార్థులకు ఈ కార్యక్రమం ఎంతో ప్రయోజనకరంగా అనిపించిందని, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించినందుకు తాము ఎంతో సంతోషిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తంగేడుపల్లెలో ఇసుకరీచ్ ప్రారంభం

**కడప, ఫిబ్రవరి 10 : ప్రభాతవార్త :** వీరపునాయునిపల్లె మండలంలోని తంగేడుపల్లెలో సోమవారం (10వ తేదీ) నుండి ఇసుక రీచ్‌ను నిర్వహణలోకి తీసుకురావడం జరిగిందని జిల్లా మైన్స్ డిప్యూటీ డైరెక్టర్ సూర్య చంద్ర రావు ఒక ప్రకటనలో తెలిపారు. తంగేడుపల్లె ఇసుక రీచు ద్వారా అన్ని రకాల నిర్వహణ ఛార్జీలతో కలుపుకుని టన్ను ఇసుక ధర రూ. 51 లుగా నిర్ణయించడమైనదని వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

## రెవిన్యూ సదస్సుల సమస్యలలో 306 పరిష్కారం

**తంబళ్లపల్లె ఫిబ్రవరి 10 ప్రభాతవార్త ః** మండలంలో జరిపిన రెవెన్యూ గ్రామ సదస్సులలో 1089 సమస్యలు తమ దృష్టికి రాగా 306 సమస్యలు పరిష్కరించామని ఇంకా 778 సమస్యలు పరిష్కరించాల్సి ఉందని తాసిల్దారు హరికుమార్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో సదస్సులలో రైతుల నుండి ముటేషన్, జాయింట్ భూముల పరిష్కారం, పాస్ బుక్కులలో భూములు తక్కువ, ఎక్కువ ఎంట్రీ,పాత పాస్ బుక్కులు కావాలని ఇంకా పలు రకాల సమస్యలు వచ్చాయని వీటిపై అధ్యయనం చేస్తున్నామని త్వరలో పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. రైతులకు బ్యాంకులలో రుణ సౌకర్యం సౌలభ్యం కోసం ల్యాండ్ హోల్డింగ్ సర్టిఫికెట్లు అడిగిన వెంటనే ఇవ్వడం జరుగుతుందన్నారు. ఫ్రీ హోల్డ్ భూములు రిజిస్ట్రేషన్ లపై అధ్యయనం చేయగా 18 రిజిస్ట్రేషన్లకుగాను ఏడు రిజిస్ట్రేషన్లు కరెక్ట్ గా ఉన్నాయని 11 సమస్యాత్మకంగా ఉన్నాయని వీటిపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పరిశీలన చేయనున్నట్లు చెప్పారు. తంబళ్లపల్లె వన్, తంబళ్లపల్లె టు లేఔట్లలో గతంలో కేటాయించిన ఇంటి పట్టాల లబ్ధిదారుల ఎంపిక పై సర్వే నిర్వహించి ప్రతి అర్హుడైన నిరుపేదకు ఇంటి పట్టా మంజూరుకు కృషి చేస్తామన్నారు.

## ఆల్బెండజోల్‌తో పిల్లల ఆరోగ్యం సురక్షితం



**పీలేరు ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :** ఆల్బెండజోల్‌తో పిల్లల ఆరోగ్యం సురక్షితమని జిల్లా ఆర్.బి.యస్.కె నిర్వహణ అధికారి డాక్టర్ శివప్రతాప్ తెలిపారు. సోమవారం పీలేరు గ్రామీణ ప్రాంతాల్లో "డివార్మింగ్" ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు మంచి అలవాట్లతో నులిపురుగుల బారిన పడకుండా తనను తాను ఎలా కాపాడుకోవాలో వివరించారు. ముడుపుల వేముల, బోడుమల్లువారిపల్లి పాఠశాలలు, అంగనవాడీ కేంద్రాల్లోని పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ కార్యక్రమం సఫలీకృతం కావడానికి ఆయన అక్కడి ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బందికి సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్రశేఖర్ నాయక్, యంఐఓ పద్మావతి, హెచ్ఇ కొండయ్య, ఏఎన్‌ఎం రేణుక, వసుంధర, సిహెచ్ఓ నాగముత్యం, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వృద్ధుడు మృతి

**మదనపల్లి క్రైమ్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త.** మోరీ పైనుంచి పడి వృద్ధుడు మృతి చెందిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తాలూకా సీఐ కళా వెంకటరమణ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పొన్నెటి పాలెం పంచాయితీ మొట్లపల్లికి చెందిన కృష్ణప్ప (62) కూలి పనులు చేసుకుని జీవనం సాగిస్తున్నాడు. ఇతను మూడు రోజుల క్రితం మొట్లపల్లి సమీపంలోని మోరీ వద్ద కింద పడిపోయి చని పోయాడు. సోమవారం మోరి వద్ద దుర్వాసన వస్తుండటంతో గమనించిన స్థానికులు కృష్ణయ్య మృతి చెందినట్లు గుర్తించారు. దీంతో తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సీఐ వెంకటరమణ సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని శవ పరీక్షల నిమిత్తం మదనపల్లి ఆసుపత్రి మార్చురికి తరలించారు. కృష్ణప్ప మరణ వార్తను అతని బిడ్డలకు తెలియజేసి వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

## ఏనుగుల దాడుల నుండి కాపాడాలి

**వేంపల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :**



ఇటీవల కాలంలో రాష్ట్రంలో ఏనుగుల భీభత్సం, దాడులు ఎక్కువయ్యాయని, అడవుల్లో ఆహారం, నీటి కొరత కారణంగా, వివిధ ఏనుగుల గుంపుల మధ్య పోరాటం కారణంగా అడవుల నుండి ఏనుగులు సమీపంలోని గ్రామాలలోకి రావడం, పంటలు ధ్వంసం చేయడం, కనిపించిన మనుషులను తొక్కి చంపడం చేస్తున్నాయని, ఏపీసిసి ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. వేంపల్లి లో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. గత జనవరి నెల 18 వ తేదీన తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, కందుల వారి పల్లి ఉప సర్పంచ్, టిడిపి మండల నాయకుడు రమేష్ చౌదరిని ఏనుగులు కాళ్ళతో తొక్కి చంపాయని, నిన్న కూడా విజయ నగరం జిల్లా గరుగుబిల్లి మండలంలో పంటలను ధ్వంసం చేశాయని చెప్పారు. ఈ సమస్య పరిష్కారం కోసం డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ కర్నాటక రాష్ట్రం నుండి పట్టుకొచ్చిన కుంకీ ఏనుగులు ఎమయ్యాయో తెలియడంలేదని ఆయన చెప్పారు. ఇప్పటికైనా సకాలంలో వినియోగ పత్రాలు పంపి మనకు కేంద్రం నుండి న్యాయంగా రావలసిన నిధులు తెచ్చుకోవాలని తులసిరెడ్డి తెలిపారు.

## పాఠశాలలను సందర్శించిన డివిజన్ డిప్యూటీ ఈవో



**ఎర్రగుంట్ల ఫిబ్రవరి 10 ప్రభాత వార్త** సోమవారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో జరుగుతున్న పరీక్షపే చర్చా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులతో డిప్యూటీ ఈవో మీనాక్షి మాట్లాడారు. బాలబాలికలను పరిశీలించి విద్యార్థులందరికీ వ్యక్తిగత శుభ్రత చాలా అవసరమని హెయిర్ స్టైల్ విషయంలో తీవ్రంగా హెచ్చరించారు. బాలురు పిచ్చిపిచ్చి హెయిర్ స్టైల్‌లతో పాఠశాలకు వస్తే పాఠశాల ఆవరణంలోనే రజకులను పిలిపించి వారి చేత జుట్టు కత్తిరింప చేస్తానని ఆమె తీవ్రంగా హెచ్చరించారు. అదేవిధంగా బాలికలు కూడా జుట్టు విరబోసుకుని రాకుండా పద్ధతిగా రెండు జడలు వేసుకుని రిబ్బన్లు కట్టుకొని మరి పాఠశాలకు రావాలని ఆమె తెలియజేశారు. మధ్యాహ్నం భోజన పథకం నిర్వహణలో లోపాలు ఉంటే ఉపేక్షించేది లేదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుంట్ల ఎంఈఓ శివప్రసాద్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ మోడల్ టెస్ట్ పేపర్లు పంపిణీ



**కెవిపల్లి ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :** మండలంలోని గ్యారంపల్లి ఉన్నత పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు కె.వి పల్లి మండల యుటిఎఫ్ శాఖ పిల్లలకు ఉచితంగా టెస్ట్ పేపర్లు పంపిణీ చేయడం జరిగింది. విద్యార్థుల అభివృద్ధి కోసం నిపుణులచే తయారు చేయబడిన మోడల్ టెస్ట్ పేపర్లను పంపిణీ చేయడం జరిగింది గత నాలుగు సంవత్సరాలుగా పదవ తరగతి పరీక్షలలో 70 నుండి 80 శాతం ప్రశ్నలు యుటిఎఫ్ తయారుచేసిన మోడల్ టెస్ట్ పేపర్ల నుంచి ఎక్కువ ప్రశ్నలు రావడం జరిగింది అని ఈ నెల రోజులు కష్టపడి చదివి మంచి మార్కుల తో ఉత్తీర్ణత పసాదించాలని మండల విద్యాశాఖ అదికారి కోరడం జరిగింది. 50 మంది విద్యార్థులకు రూ. 4000 విలువ గల పుస్తకాలు ఉచితం గా పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రెడ్డి భాష, యుటిఎఫ్ జిల్లా కోశాధికారి బి. చంద్రశేఖర్, మండల అధ్యక్షుడు వెంకటరమణ, జిల్లా కౌన్సిలర్ వెంకటరమణారెడ్డి ఉపాధ్యాయులు ఆదినారాయణ, భాష, యర్రయ్య మొదలైనవారు పాల్గొన్నారు.

## వాసవీ మాతకు వెండి ఆభరణాలు బహూకరణ

**వేంపల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** వేంపల్లెలో వెలసిన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలోని వాసవి మాతకు 400 గ్రాములు వెండి ఆభరణాలు బహూకరించారు. మేడా వీరభద్రయ్య ధర్మపత్ని సిద్దేశ్వరి జ్ఞాపకార్థం వారి కుమారుడు మేడా చంద్రశేఖర్ (చందు) ఆభరణాలు సమర్పించారని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాయవరం సురేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారికి రూ.40 వేలు విలువ చేసే వెండి అభరణాలు, పాసాంకుశాలు విరాళంగా సమర్పించడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం వారికి అమ్మవారి ప్రత్యేక దర్శనం చేయించి తీర్థ ప్రసాదాలు అందజేసి సత్కరించామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం,శ్రీ వాసవి కళ్యాణ మండపం, అవోపా, మహిళా మండలి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## నులిపురుగు మాత్రలు పంపిణి

**సుండుపల్లి, పిబ్రవరి 10, ప్రభాతవార్త:** నులిపురుగుల నివారణలో భాగంగా రాయవరం పిహెచ్‌సి పరిధిలోని బెస్తపల్లి ఉర్దూ మరియు ఎమ్‌పిపి స్కూల్ నందు మాత్రలుడాక్టర్ శేఖర్ రెడ్డి మింగించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వారి ఆరోగ్యంపై అవగాహనా కల్పిస్తూ చేతులు శుభ్రంగా కడుగుకోవాలని. అందరు మరుగు దొడ్లు వాడాలని. నులిపురుగులువలన రక్త హీనత పోసక, ఆహార లోపం, ఆకలి మందగించడం,నీరసం మరియు ఆందోళన కడుపు నొప్పి, వాంతులు వీరేచనలు, బరువు తగ్గడం ఉంటాయి. కావున ప్రతి ఒక్కరు తప్పనిసరిగా 6నెలకు ఒకసారి ఆల్బండాజోల్ మాత్రలు మింగాలని చెప్పారు. ఈ ప్రోగ్రాం నందు ఎంపీహెచ్ఇఒ వీర నారాయణ సూపర్‌వైజర్ ఎల్లమ్మ ఉపాధ్యాయులు ఎఎన్‌ఎమ్ లక్ష్మిదేవి మరియు ఆశా కార్యకర్త రెహానా పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆత్మహత్యలపై కమిటీ వేయాలి



**కడప కార్పొరేషన్ ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** విద్యార్థులు ఒత్తిడికి లోనయ్యి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, అన్నమాచార్య ఇంజనీరింగ్ కాలేజ్, ప్రొద్దుటూరు సిబిఐటి కాలేజ్, నారాయణ కాలేజీలలో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నరన్నారని బిజెవైఎం జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్ బాధను వ్యక్తం చేశారు. ప్రయివేట్ విద్యాసంస్థల్లో విద్యార్థుల ఆత్మహత్యలపై ప్రత్యేక కమిటీ వేయాలని మంత్రి లోకేష్‌కు విజ్ఞప్తి చేశారు. సోమవారం కడప బిజెపి కార్యాలయంలో విలేకరులతో బీజేవైఎం నాయకులు బత్తల పవన్‌కుమార్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్‌లు మాట్లాడుతూ తమ బిడ్డల భవిష్యత్ కోసం పేద మధ్య తరగతి కుటుంబాలు లక్షలు వెచ్చించి ఫీజులు చెల్లిస్తున్నారని తెలిపారు. కానీ ప్రయివేట్ విద్యాసంస్థలు విద్యార్థులపై తీవ్ర ఒత్తిడి తెస్తున్నారని అందుకే వారు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని చెప్పారు. కడప నారాయణ విద్యాసంస్థలో 9వ తరగతి చదువుతున్న మదన్ మోహన్ రెడ్డి అనుమానాస్పద మృతి చెందటం శోచనియమన్నారు. విద్యార్థికి పల్స్ పడిపోవడంతో రిమ్స్ హాస్పిటల్‌కు తీసుకువచ్చామని తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యం తెలిపారని పేర్కొన్నారు. ముందస్తు ఎందుకు విద్యార్థుల ఆరోగ్యంపై దృష్టి పెట్టలేదన్నారు. రిమ్స్ వద్దకు చేరేలోపే మృతి చెందినట్లు సమాచ్నార ఇవ్వడం తగదన్నారు. కార్యక్రమంలో బీజేవైఎం జాతీయ నాయకులు బత్తల పవన్ కుమార్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శులు సురేంద్ర, ప్రవీణ్, జిల్లా కోశాధికారి శ్రీకాంత్, బీజేవైఎం నాయకులు షేక్ ఇలియాజ్ పాల్గొన్నారు.

## కేసీ పల్లె నులిపురుగులదినోత్సవం



**రామసముద్రం పిబ్రవరి 10 ప్రభాతవార్త** మండలంలోని కేసీ పల్లె గ్రామం జడ్పీ హైస్కూల్ నందు జాతీయ నులుపురుగు దినోత్సవం సోమవారం డాక్టర్ లీలా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ మాట్లాడుతూ జాతీయ నులుపురుగుల దినోత్సవం సందర్భంగా 1 నుండి 19సంవత్సరాలు వయస్సు కలిగిన ప్రతిఒక్కరూ నులుపురుగు మందును వేసుకోవాలని డాక్టర్ తెలియజేసారు. మండలవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలలో ఆల్బెండాజోల్ టాబ్లెట్ లను అందజేశారు. మాత్రల వినియోగం వలన కలిగే ప్రయోజనాలు గురించి డాక్టర్ క్లుప్తంగా వివరించారు. మెడికల్ ఆఫీసర్ లీలా జనార్ధన్ రెడ్డి, దామోదరం, నీరజ, జయరాం, సుగుణ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## మండల ఏపీవోగా బాధ్యతలు స్వీకరించిన మాధవి

**రామసముద్రం పిబ్రవరి 10 ప్రభాతవార్త**



మండల ఉపాధి హామీ ఏపీ వో గా మాధవి సోమవారం బాధ్యతలు స్వీకరించారు.చిన్నమద్యం నుండి బదిలీపై మండలంకు వచ్చారు. ఇక్కడ పని చేస్తున్న ఏపీవో గౌరీశంకర్ బదిలీపై పలమనేరు నియోజకవర్గం వి. కోట బదిలీపై వెళ్లారు. ఏపీవో మాధవి మాట్లాడుతూ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ప్రతి ఒక్కరికి పనులు కల్పించేలా చర్యలు తీసుకుంటానని ఏపీవో మాధవి చెప్పారు.

## ఉలవ పంటకు నిప్పంటించిన గుర్తు తెలియని వ్యక్తులు, 5 లక్షలు నష్టం

**లక్కిరెడ్డిపల్లి : ఫిబ్రవరి 10 ప్రభాతవార్త** మండల కేంద్రంలోని దండేవాళ్లపల్లె గ్రామానికి చెందిన పెద్దవీటి వెంకటేష్, దండే రామ చంద్ర, నాగేశ్వర్, చంద్రశేఖర్ రైతులు దాదాపుగా 16 ఎకరాలలో ఉలవ పంటను సాగు చేశారు. ఉలవ పంట బాగా పండిందని, ఆదివారం కోసిన ఉలవ పంటను ఒడుపుకొని కళ్ళం లో వేసి ఉండగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఆదివారం రాత్రి 10 గంటల ప్రాంతంలో బాగా పంటను ఉలవ పంటకు నిప్పంటించడంతో వెంటనే పెద్దవీటి వెంకటేష్ అగ్నిమాపక సిబ్బందికి ఫోన్లో ఆదివారం సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించిన అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేసే ప్రయత్నం చేయగా అప్పటికే ఉలవ పంట పూర్తిగా అగ్నికి ఆహుతయింది. దాదాపుగా 16 ఎకరాలలో సాగుచేసిన ఉలవ పంట చేతికొచ్చిందని రైతులు ఎంతో సంతోశించే తరుణంలో ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు నిప్పండించడంతో 5 లక్షల రూపాయలు నష్టం వాటిల్లిందని రైతులు లబోదిబోమన్నారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసినట్లు రైతులు తెలిపారు. దయచేసి మాకు ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు.

## నులిపురుగుల నివారణ మందులు

**బ్రహ్మంగారి మఠం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :** మండల పరిధిలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాల నందు నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాల కరస్పాండెంట్ మాజీ మంత్రివర్యులు డిఎల్ రవీంద్రారెడ్డి మేనేజింగ్ డైరెక్టర్ యస్ కె వలి వారి పర్యవేక్షణలో బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ మరియు ఆరోగ్య సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు నులిపురుగుల మందులను పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ముడియం స్వప్న మాట్లాడుతూ రక్తహీనత ముక్త భారత్ సాధించడానికి మరియు పిల్లలకు నులిపురుగులు లేని భవిష్యత్తును నిర్ధారించడానికి నిరంతరం ప్రయత్నంలో భాగంగా భారత ప్రభుత్వం దేశవ్యాప్తంగా జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం (యన్ డి డి) 2025 ను చేయుటకు స్త్రీ మరియు శిశు సంక్షేమ అభివృద్ధి శాఖ పాఠశాల విద్యార్థి మరియు అక్షరాస్యత శాఖ సమన్వయంలో 1నుండి 19 సంవత్సరాల వయసుగల పిల్లలకు మరియు కౌమార దశలో ఉన్న వారిలో నులిపురుగుల ఇన్ఫెక్షన్ భారాన్ని తగ్గించడం లక్ష్యంగా పెట్టుకొని ఈ మందులను పంపిణీ చేయడం జరిగిందని నులిపురుగుల ఉధృతి పిల్లల పోషకాహార స్థితిని దెబ్బతీస్తుందని మరియు పిల్లల శారీరక అభిజ్ఞాన అభివృద్ధి పైన ప్రభావం చూపుతోందని దీనివలన పెరుగుదల మందగిస్తుందని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ మరియు అధ్యాపకులు శారద,జగన్, కుమారి, సందీప్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు



